# చిగురు

## నామిని సుబ్రహ్మణ్యం

నట్టింట దీపాలు పెట్టేవేళ

టముకు వాయిస్తున్నాడు దానప్ప

దానప్పే కాదు దానప్ప తండ్రి నారప్ప, నారప్ప తండ్రి రంగప్ప కూడా ఒకప్పుడు టముకు వాయించిన వాళ్ళే

దానప్ప తరం మొత్తం తోటి తనం చేసే బతికింది తోటితనం పనలు జాస్తిగల వృత్తి ఊళ్ళో ఏదైనా శవం పడితే, ఆ శవం తాలూకు చుట్టాలు ఏ ఊళ్ళల్లో వున్నదీ ఆరాతీసి, వాళ్ళకు చావు కబురు చెప్పాలి

ఇది ఆ వృత్తిలో మొదటి భాగం!

ఊళ్ళో ఏదైన మాధ్యస్థం పెట్టదలచినా, పదిమందీ కలిసి ఏదైనా కార్యం జరప బూనినా, ఆ విషయాన్ని టముకు ద్వారా ఊరికంతా తెలియచెప్పాలి

ఇది రెండో భాగం!!

అందుగ్గాను దానప్పకు రైతులంతా ఆరుగాలంలో కళ్ళంలో నాలుగు కంచాల వడ్లగింజల్ని కొలిచిస్తారు ఇది దానప్ప కష్టానికి ప్రతిఫలం!!!


ఈ రెండూగాక ఏ రెడ్డమ్మనా, నాయుడమ్మనా, "ఒరే, తోటోడా! ఈ నాలుగు మొక్కలూ ఆట్ట నీకేసి పోరా!" అని అంటే తక్షణం గొడ్డలి తీసుకుని ఆ నాలుగు మొక్కల్నీ పొయ్యిలో పెట్టుకునేందుకు వీలుగా చీల్చి చెమట కార్చటం దానప్పకు తాతముత్తాతలు సంపాయించి పెట్టిపోయిన ఆస్తి.

అందుగ్గాను దానప్ప దోసిట్లో అన్ని సంకటి చట్టి గోకుడునీళ్ళు పోయడం అగ్రకులాలకు ఆనవాయితి

నూటికి నూరు పాళ్ళా వృత్తిధర్మాన్ని నెరవేరుస్తున్నాడు దానప్ప ఊళ్ళో శవం పడిందీ అంటే దానప్ప ఊపిరి పీల్చడమే మరిచిపోతాడు కాలినడక మీదే చుట్టాల ఊళ్ళు చేరి కబురుని చెబుతాడు శవానికి పాడెకట్టి, పలకలు మోట్లాడి శ్మశానానికి సాగనంపేదాకా అంత కవళం మింగి అన్ని నీళ్ళు తాగడం వీలుపడదు.

ఊళ్ళో సామూహికంగా ఏదైనా పని చేయదలిస్తే-ఉదాహరణకి ఊరి చెరువు నించి పొలాలకు నీరు వచ్చే పెద్దకాలువను శుభ్రపరచాలి-అనుకుంటే ఆ విషయాన్ని దానప్ప టముకు కొట్టి "ఓయ్యా! ఈ దండోరా ఏమంటే-చెరువు కాలవ శుద్ది జెయ్యాల. అందుగ్గాను యింటికొక మనిసి లెక్కన పొద్దుమొలిచే యాలకంతా వన్నో దిగాల యిది పెదిరెడ్డిగారి ఆర్డహో" అంటూ నాలుగు గమిడలు దగ్గరా అరు





స్తాడు. దానప్ప టముకు వాయిస్తున్నాడూ అంటే రెండు మైళ్ళకవతల వున్న రామాపురంలోని రచ్చబండ మీదున్న రావి చెట్లోని పక్షులు కకావికలై ఎగిరిపోతాయి బండమీద కూచుని వున్న వాళ్ళు, "మిట్టూరు తోటోడా తుడుం గొడుతుండాడు. తుడుంమింద వోడేసే దెబ్బ యింతదూరం యినపడతా వుండాదిగదా మనూరి తోటోడూ వుండాడు యాంటికి? జాతరకు నరకనా? వోడేసే దెబ్బ వోడికే యినబడదు సచ్చినా కొడుకు" అంటూ దానప్ప ప్రసక్తి తీసుకు వచ్చి ఆ వూరి తోటివాడ్ని కించపరుస్తూ ఉంటారు

టముకు వాయించడంలోనేకాదు-వినయ విధేయతల్లోకూడా దానప్పకు మంచి పేరే వుంది

ఊళ్ళోని చిన్నా పెద్దా కాలుతో చెప్పిన పనిని దానప్ప చేత్తోనే చేస్తాడు. అగ్రకులాల వాళ్ళ ఎవరెదురొచ్చినా తలకు గుడ్డను తీసేస్తాడు నడుమొంచి, చేతులెత్తి దండం పెడతాడు.

ఈ కారణం ఊళ్ళో వాళ్ళంతా పొగుడుతూ ఉంటారు

"మనూరు ఏం పున్యెం జేసుకునిందో గాని తోటోడు మాత్రం మంచోడు, ఒకరి మాటకొచ్చేవోడూగాదు ఒకరి జోలికి పొయ్యేవోడూగాదు వోడేందో, వోడి పనేందో!"

"దానప్ప బూవిన బుట్టనోడు. ఒకర్ని ఒకమాట అనుండునా? ఇంకొకర్ని ఒక దెబ్బ కొట్టుండునా? తలకు చెప్పులడిగే ఈ కాలం మాతోళ్ళల్లో దానిగోడు తప్ప బుట్టాడు"

"దానప్పట్లాంటి పనోడు ఎలికినా దొరకడు. గుడ్డలుతికే చాకలోడికీ తీమురే గెడ్డాం గొరిగే మంగలోడికీ మదమే అందుకే దానప్పకు గేరంటుగా మంచి సావొస్తాది."


గురువును మించిన శిష్యులుంటారు. తండ్రిని మించిన కొడుకులుంటారు. అయితే దానప్పమాత్రం తన తరాన్నే మించిపోయాడు బహుశా యింత గొప్ప పేరు ప్రఖ్యాతుల్ని దానప్ప తాత ముత్తాతలుకూడా సంపాయించలేదేమో!

తన వృత్తి కర్తవ్య నిర్వహణలో అంత పేరు మోసిన దానప్ప ఆ రోజూ టముకు వాయిస్తున్నాడు. అదేవేళ అంతకు ముందు రెండు రోజులూ టముకు వాయించాడు.

అయితే ఆ రెండు రోజులకీ ఎంతో తేడా వుంది. టముకు వాయించేటప్పుడు వచ్చే శబ్దంలో తేడా ఉంది వాయించాక అరిచి చెప్పే విషయంలోనూ తేడా ఉంది.

ఆ రెండు రోజులూ టముకు చేసిన శబ్దానికి రామాపురంలోని రచ్చబండ దగ్గరున్న రావి చెట్లోని పక్షులు కకావికలై ఎగిరిపోయాయి. అరిచి చెప్పిన విషయానికి గడ్డిగాదంతో నిండిపోయిన చెరువు, కాలవ శుభ్రమైంది.

అయితే ఆ రోజు టముకు చేస్తున్న శబ్దానికి ఆ వూళ్ళోని రావిచెట్టు మీది పక్షులే ఆ కొమ్మనించి ఈ కొమ్మకు కూడా సద్దుకోవడం లేదు టముకు వాయించాక అరిచిన అరుపు రామాపురం రచ్చబండ మీద మనుషులకు వినిపించకపోగా, అరుస్తున్న దానప్పకే వినిపించడలేదు




శక్తంతా కూడదీసుకుని, "ఓయ్యో! ఈ దండోరా ఏమంటే-రాత్రి ఎనిమిది గంటలకు రచ్చబండకాడ మద్దిస్తం అందుగ్గాను యింటికొక మనిషి లెక్కన ఆయాళకంతా రచ్చబండకాడికి రావాల యిది వినపెద్ద పెదిరెడ్డిగారి ఆర్డహో" అంటూ మరోసారి అరిచాడు అరిచాడు అనడంకన్న అన్నాడు అనడం నబబేమో!

ఊరి నాలుగు గవిడలు దగ్గరా టముకు వాయించి అరిచానిపించిన దానప్ప పల్లెమొహం పట్టాడు.

ఊరి మొగదాల వున్న పోలేరమ్మ గుడిముందుకొచ్చాడు చంపకు తగిలించుకొని వున్న టముకుని, శబ్దం చేయడానికుపయోగించే 'వార్లు'నీ క్రింద పెట్టాడు

"పోలేరమ్మ తల్లీ! గంపంత కండ్లు పెట్టుకుని పూర్ని కాపాడతావుండావు. తెలవక చేసినాడో తెలిసే చేసినాడో-వోడ్ని మన్నించి ఈ గండంనించి కాపాడు దేవతా!" దేవతకి సాష్టాంగ నమస్కారం చేసి అర్థించుకున్నాడు దానప్ప.

పైకిలేచిన దానప్ప తిరిగి టముకునీ వార్లనీ చేతబట్టుకుని ముందుకడుగేస్తూ వెనక్కి తిరిగిచూచాడు. దానప్ప కంటికి పోలేరమ్మతల్లి నిష్ఠూరపోయినట్టనిపించింది.

"ఏం, తల్లీ? నామీద కోపంగా వుండాదా? ఆ లెక్కేత్తుకుంటే వోడేం తప్పు జేసినాడు? రెడ్లూ, నాయుళ్ళూ అంతా ఒకటైపోయి, ఒకరింట్లో ఒకరు పిల్లనిచ్చి తీసుకోవడంలేదా? "పోలేరమ్మ తల్లిని మనసులోనే ప్రశ్నించుకున్నాడు దానప్ప పోలేరమ్మతల్లి ఉలకలేదు. పలకలేదు బెల్లంకొట్టిన రాయిలా మౌనంగా ఉండిపోయింది

అక్కడనించి కదిలాడు దానప్ప

నిజానికి దేవతముందయితే కొడుకుని వెనకేసుకొచ్చాడ కాని ఆలోచించేకొద్దీ కొడుకు చేసిన తప్పు అంతా యింతదిగా

అనిపించడంలేదు దానప్పకు.

అది పదహారణాల పల్లెటూరు పొగ బాటున ఏయింటి కుక్కయినా ఆయింటి ముందు పరధ్యానంగా రెండుమూడుసార్లు చెవులు టపటపలాడించిందీ అంటే మరు పటి రోజుకంతా దాని చెవుల్ని కోసేని యింటికి పట్టిన పీడని తొలగించేశామని అనుకుంటూ వుంటారు. గాలికాలంలో ఏ కోడి అయినా ఖర్మగాలి తోలుగుడ్డు పెట్టిందీ అంటే ఆ రాత్రికి ఆ కోడి చట్టిలో ఉడుకుతూ ఉండవలసిందే! మూఢ నమ్మకాలు, ఆచారాలు మూడు పువ్వులూ - ఆరు కాయాల్లా వికసించే ఆ వూళ్ళో తన కొడుకు చెయ్యరాని పనే చేశాడనిపించింది దానప్పకు అందుగ్గాను తన కొడుకు కులం నించి వెలి వేసుకోవాలి. లేదా జరిగిన తప్పుకి నూట పదహార్లు కట్టాలి

ఆ రెంటిలో ఏదో ఒకటి ఎన్నుకో మన్నాడు పల్లె పెద్ద గంగయ్య ఆ మాట వింటూనే గంగయ్య మీద విరుచుకు పడ్డాడు తన కొడుకు జయ రాముడు అతని సావాసగాళ్ళున్నూ!

"నేనేం దొంగ తనం జెయ్యలా పరాయోళ్ళ కిళ్ళంలో వడ్ల గింజల్ని కాజెయ్యలా, పరాయింటికి కన్నం బెట్టి యినప్పెట్టిని పగల గొట్టలా చేసిందల్లా నాకు నచ్చిన పిల్లని నేను పెండ్లి జేసు కున్నా. అందుకు వూరిడిచి పెట్టాల్సిన ఖర్మగాని తప్పుగట్టాల్సిన అవసరంగాని నాకు లేదు నీకు దిక్కున్నచోట పొయ్యి చెప్పుకో'' చివరిమాటని జయరాముడి సావాసగాళ్ళు అన్నారు ముందుమాటలన్నీ జయరాముడే అన్నాడు గంగయ్యతో పాటు దానప్పకూడా మండిపడ్డాడు గంగయ్య తన కులంవాడే కావచ్చు అయినా తమకన్నా పెద్దవాడు. మాల పల్లెకు పెద్ద. అతనితో మాట్లాడవలసిన తీరు అదికాదు అనిపించింది దానప్పకు పిల్లికడుపున పులి పుట్టదు అయినా తనకు పుట్టింది అనుకున్నాడు

"వినాశగాలమొచ్చినోడుకి విదురుడు దిగొచ్చి చెప్పినా వినడు వోడి పాపాన వోడు పోతాడు నాకు వగదెగని మద్ది స్తం పెదిరెడ్డికి అప్పజెప్పుతా కట్టొంపు పొయ్యి దీర్చుకుంటుంది" అంటూ ఆ మధ్యస్థాన్ని అక్కడితో పూర్తిచేశాడు గంగయ్య.

పెదిరెడ్డికి గాదు పెదిరెడ్డి తాతో పొయ్యి చెప్పుకో. వాడ్నేమి తలగిల్లి మొలెయ్యర్లే"-అని దానప్ప అనలేదు జయరాముడి సావాసగాళ్లు సమైక్యతా కంఠంతో అన్నారు.

ఆమాటేగాదు ఏమాటా అనలేడు దానప్ప. అతని గొంతు తడారిపోయింది గుండె ఎలుకగుండే అయింది

అన్నంతపనీ చేశాడు గంగయ్య తన తీర్చలేని మాధ్యస్థాన్ని మర్యాదగ పెదిరెడ్డి చేతుల్లో పెట్టాడు. తక్షణం పెది రెడ్డి దానప్పద్వారా టముకు వాయించేట్ట చేశాడు టముకుద్వారా ఆరోజు దానప్ప తన కొడుకునే రచ్చబండదగ్గరకు ఈడ్వ వలసి వచ్చింది అందుకే అతను మునుపటిలా టముకు వాయించలేకపోయాడు. అరిచి చెప్పలేకపోయాడు.

రెడ్డి మంచోడేం కాదు పరాయో యిల్లు కాలిపోతూ ఉంటే అగ్గిపుల్ల గింకనే బీడీకి అగ్గి దొరికిందని సంబరప



రకం. ఈ తగాదాని ఆసరాగా తీసుకుని మాలమాదిగలకు వైరుధ్యాల్ని పెంచి కోతివుండు బ్రహ్మాండం చేస్తాడు సమస్య తనదాకా వచ్చేసరికి పెదిరెడ్డిని సరైన పంథాలో అర్థం చేసుకుంటున్నాడు దానప్ప

రాత్రి ఎనిమిదయింది—

పెదిరెడ్డి ఆదేశం ప్రకారం యింటి కొక్క మనిషి లెక్కన రచ్చబండ దగ్గర జనం పోగయింది. రచ్చబండను సింహాసనం చేసుకొని రాజులా కూచుని వున్నాడు పెదిరెడ్డి అతని ప్రక్కనే కరణం తదితర పెద్దతలకాయలు కూచుని వున్నారు

మాలపల్లె పెద్ద గంగయ్య మాదిగ పల్లెపెద్ద ఎతిరాజులు రచ్చబండకు బారెడివతల నిలబడి వున్నారు వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటూ ఉంటుంది.

దానప్ప జనానికి బారెడవతల కుడి చేతులు కట్టుకుని నిలబడి వున్నాడ. కొడకువైపు చూచాడు. సావానగాళ్ళ మధ్య ఏమాత్రం జంకు లేకుండా నిలబడి వున్నాడు

మొదట్లో రచ్చబండ దగ్గరకు రానంటే రానన్నాడు జయరాముడు.

"ఒరే గోరుతో పొయ్యేదాన్ని గొడ్డలికి తేవద్దు. నవు జేసిన బుద్ధి తక్కువ పని వల్ల ఇంట్లో వుండి నోళ్ళం యీది లోకి పోవాల్సొచ్చింది నామాటిని రచ్చ కాడికిరా. పదిమంది పెద్ద మనుసులు ఏం జెప్తారో యిందాం వోళ్ళతో నవ్వేమీ అతిగా మాట్లాడద్దు. వోళ్ళ పెద్దోళ్ళు వోళ్ళ ముందర ఒక మాట మాట్లాడితే తక్కువ రెండు మాట్లాడితే ఎక్కువ. పోతే పొయ్యింది నూట పదార్లు తప్ప గట్టేద్దాం మనకస్టం యాతబోలా" కొడుకు గడ్డం పట్టుకుని చెప్పాడు దానప్ప.

"రచ్చ బండ కాడికొచ్చి పదిమందిలో

మడిజేతులు కట్టు కొని తలొంచు కునే ఒంత తప్పుడు పని నేనేం జేసిన? ఒకరి సొమ్ముకు బోతినా? ఒకరి సొత్తుకు బోతినా? యిష్టపడి అదీ నేనూ పెండ్లి జేసుకున్నాం దాని కొలంతో నాకు వన్నా దాంతోనే నాపని అదేగా నేన్జేసిన తప్పు?" ఎదురు ప్రశ్న వేశాడు జయ రాముడు తండ్రిని- ఆ ప్రశ్నకు ఏరకమైన మాట లతో సమాధానం చెప్పాలో అర్థంకాని దానప్ప," ఒరే నేర్చిన మాటలు మాట్లాడ బాక నేనింకా నాలుగు నాళ్ళు నీకండ్ల ముందర తిరగాలనుంటే రచ్చ కాడికిరా మనట్టా తక్క వోళ్ళుకు రచ్చ బండలే కోరట్లు దాని మింద కుచ్చునే పెద్ద మనుసులే వాకిళ్ళు ఇంగే మీ జెప్పద్దు" కళ్ళ నీళ్ళతో అన్నాడ దానప్ప

దేవుళ్ళ్లై తన పాలీట వుండ బట్టి జయ రాముడు రచ్చ బండ కాడికిరానే వచ్చాడు తన మాటలు వాడి మీ ద- మంత్రంలా పని చే శా యే మో అను కున్నాడు దానప్ప

ఆ తరువాత దానప్ప చూపు పెదిరెడ్డి వైపుకి మళ్ళింది ఇటీవల జరిగిన పంచా యితి సమితి ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలివించడంలో తను చేసిన యుక్తుల్ని పూస గుచ్చినట్టు వివరిస్తున్నాడు పెద్ద రెడ్డి.

ఆ మాటా ఈమాటా అయినాక, "ఏం వండబ్బా, యింగ మద్దిస్తంలోకి దిగదామా?" అన్నాడు పెదిరెడ్డి.

"దిగదాం" అన్నారెవరో-

"ఒరే, గంగా? మీకు మతమ్మ కుల దేవతా?" అనసందేహం ఎందు కొచ్చిందో పెదిరెడ్డికే తెలియాలి

మాతమ్మ మాలలాకు కుల దేవత కాదు. మాదిగలకు మాత్రమే కుల దేవత. అ వి ష యా న్ని యిలా చెప్పాడు గంగయ్య "ఆ దేవత మాది గోళ్ళకే గద రెడ్డా! మాకూ దానికి సంబంధం లేదు మాదిగోళ్ళు చెప్పలు తొండాలు కుడతారు అందునా వోళ్ళు మా చెమటకు పుట్టి నోళ్ళు గదా మ్మరి, వోళ్ళు దేవత మా కెందు కుంటాది?"

"రెడ్డా! మాటల్ని మరేదగా రానీమన మా చెమటకు మాలోడే బుట్నాడో, మాలోడి చెమటకు మే మే బుట్నామో మందేవోడకి చెల్సును" గంగయ్యకు పెదిరెడ్డి ద్వార హెచ్చరిక నిచ్చాడు ఎలి రాజులు

"మీరు గమ్మనుండండ్రా. మీరు మీరు తలలు పగల గొట్టుకోబాకండి, నేన్లేకుంటే మీరు ఆపనే చేసుకనేట్టుండాది" గంగయ్య కి ఎతిరాజులకి మాటా మాటా కూడా పెరగలేదు అయినా పెదిరెడ్డి తలలు పగలగొట్టుకోవడాన్ని గురించి ఎందుకని మాట్లాడుతున్నడో జనాల్లో కొందరికి అర్థం కాకుండా ఉంది యింతలోనే పెదిరెడ్డి అన్నాడు, "నేనేం బుద్ధి లేనోడ్ని గానే. నాకిప్పుడు కోతకొచ్చిన వరిచేను పదెక రాల ఉండాది గదా, మాలోళ్ళనీ మాది గోళ్ళని కలవి వందమందిని పెడితే ఒక్క రోజుకే నా పని పూర్తయిపోతుంది అయితే మీ ఇద్దర్ని ఒక చోట చేరిస్తే యిట్టాంటి తగాదాల్ని పెట్టుకుని తలలు నరుక్కుని చస్తారు అందుకనే నా వరి చేనుని మాలోళ్ళకైనా సరే మాదిగోళ్ళ కైనా సరే కోసి, వడ్ల గింజల్ని గాదెలో పోసే బాధ్యత అప్పజెప్పాలనుకుంటు




న్నాను, చెప్పండి ఎంత రేటుకు ఆ పని చేస్తారో?"

"పదెకరాలు గదా ఎకరాకు నూట యాభై లెక్కన, పదెకరాలకూ పదైదు వందల కయితే మేం జేస్తాం. అక్కడికి అయితే మాకు గిట్టుబాటవుతుంది" అన్నాడు గంగయ్య,

"మాలోడు మద్దేలాలకు మగరాజు గావాలంటాడు అంత ఆక్రం మాకొద్దు ఎకరాకు వంద లెక్కన పదెకరాలూ వెయ్యి రూపాలుకే మేం జేస్తాం" అన్నాడు మాదిగల ప్రతినిధి ఎతిరాజులు

"ఏఁవంటావురో" అనడిగాడు పెదిరెడ్డి గంగయ్యను

"పోతే పోయింది పది కూలీలు! తొమ్మిది నూర్లకే మేము ఆ పని జేస్తాం" అనేశాడు గంగయ్య,

ఎతిరాజులికి తెగ మండుకొచ్చింది. ఎలాగైనా సరే పెదిరెడ్డిగారి వరి చేనుకొని వడ్ల గింజల్ని మాదిగలే రెడ్డిగారి గాదె నింపాలి అని పంతం పట్టేసి, "కడ బేరం ఎనిమిదొందలకే మాదిగోళ్ళు మేం జేస్తాం" తేల్చేశాడు ఎతిరాజులు,

గంగయ్య మౌనంగా ఉండిపోయాడు. తల వాల్చేశాడు ఎనిమిదొందల కన్నా తక్కువ రేటుకు మేము చేస్తాం, అని చెప్పే ధైర్యం అతనికి లేకుండాపోయింది. తన మాటకు పల్లెలో అంతగా విలువ లేదు. అందుకు నిదర్శనం దానప్ప కొడుకు జయరాముడి మాధ్యస్థాన్ని తీర్పు చెప్ప లేక దాన్ని కాస్తా పెదిరెడ్డి చేతుల్లో పెట్టడం!

"ఏఁవిరా మూగెద్దాల గమ్మనుండావు? బేరంజేయ్" అన్నాడు పెదిరెడ్డి గంగయ్య నుద్దేశించి.

"ఏంజెయ్యమంటావు రెడ్డా? అంత తక్కువ రేటుకి మాలోళ్ళు వొప్పుకోరు" సిగ్గు విడిచి చెప్పలేక చెప్పాడు గంగయ్య.

"సరే తెల్లారేయాలకంతా కోత మొదలుపెట్టండి" ఎతిరాజుల్ని కడసారిగా హెచ్చరించాడు పెదిరెడ్డి.

"ఆఁ యింగ అసలు మద్దిస్తం లోకి

వద్దాం" అనేసి, "ఒరే, తోటోడి కొడుకా! యిట్రారా" పెదిరెడ్డి జయరాముడ్ని అధి కారంతో కేకేశాడు

పిలిచినంతలోనే అటు వైపు అడు గేయ లేదు జయరాముడు.

"చెప్పు రెడ్డా! యినపడతా వుండా దిలే" అన్నాడు వున్నచోటునించే-

అప్పుడు చూచాడు పెదిరెడ్డి జయ రాముడ్ని, జయరాముడు నిలబడి వున్న చోటునీ పరిశీలనగా-

అతనిచుట్టూ మాదిగలు వుండడం పెదిరెడ్డిని ఆశ్చర్యపరిచింది,

"ఏమిరా నువు పెండ్లి జేసుకోవాల నంటే-నీ మాలకులంలో ఆడోళ్ళే కరువై నారా?" ఆ ప్రశ్నకు జయరాముడు ఏమని బదులు చెబుతాడో చూద్దామని కానేపయినా ఆగలేదు పెదిరెడ్డి చెప్పుకు పోతూనే వున్నాడు "ఛ్ఛీ అంత నీచ ప్పని ఎట్ట జేస్తివిరా మాలకులంలో బుట్టి మాదిగదాని మెళ్ళో బొట్టు గట్టను నీకు చేతు లెట్టాడినాయిరా? పైగా నూటవదార్లు కట్టనంటే కట్టనని నీలిగినావంటగదరా తెల్లారేయాళకంతా నువ్వా నీ యాలి వల్లిడిచిపెట్టేదో, తప్పుగట్టేదో ఏదో ఒకటి జెయ్. లేకుంటే నీల్లేసిన మెట్టు దెబ్బలు తింటావు"

-మాధ్యస్థాన్ని ఎంత తొందరగా ముగించేద్దామా అన్న తాపత్రయం పెదిరెడ్డి మాటల్లో అగుపిస్తూంది.

పెదిరెడ్డి మాటల్ని సావధానంగా వింటున్నాడో లేదో తెలీదుకాని జయ రాముడు మాత్రం మౌనంగానే వున్నాడు.

"మౌనం అంగీకారం" అనుకున్నాడు కాబోలు పెదిరెడ్డి. "ఏమిరా, జయ రామా! తప్పుగట్టేదానికి వొప్పుకున్న ట్లేనా?" అనడిగాడు.

"ఒప్పుకున్నాను" అని అంటాడేమో నని ఆశగా చూస్తున్న దానప్పకు నిరాశే ఎదురైంది.

జయరాముడు, "అట్ట ఎనక్కి జూడు రెడ్డా!" అని అంటున్నాడు. పెదిరెడ్డి వెనక్కి చూశాడు.

"ఆఁ ఏమిరా. ఏఁవుండాదాడ?" అన్నాడు అలా ఎందుకు చూడమన్నాడో అర్థంకాని పెదిరెడ్డి

"రచ్చబండకాడ రావిచెట్టు, వేపచెట్టు వుండేది కనబళ్ళా?" పెదిరెడ్డిని ప్రశ్నించా డు జయరాముడు.

"నీకు పిల్లకాయలు పుట్టలేదని యిటికి వందరూపాయలెక్కన వొనూలు జేసి మేళతాళాలతో రావిచెట్టుకీ వేప చెట్టుకీ పెండ్లిజేస్తివే. రావిచెట్టుదేం కులం? వేపచెట్టుదేం కులం? ఒక కులంగాని ఆ రెంటికీ పెండ్లి జేసిందానికి నీకు వున్యేం ఒక మొగోడు ఒకాడది నచ్చి కులాన్ని లెక్కజెయ్యకుండా పెండ్లి జేస్కున్నింది పాపం. అందుకు నేను తప్పు గట్టాలా? యిదెక్కడి చట్టం? యిప్పుడు జెప్పు ఒక కులంగాని చెట్లకు పెండ్లిజేసిందానికి నువ్వు వూరన్నా యిడిచిపెట్టు. లేదా నూటవదార్లు తప్పన్నా గటు. అట్టాం ఒప్పుడు నేనూ అవనే జేస్త" గుక్క తిప్పుకోకుండా అన్నాడు జయరాముడు

జయరాముడి తిరుగుబాటు ధోరణి అర్థమైంది పెదిరెడ్డికి-నోటికొచ్చిన తిట్లు తిడుతూ "నీకు ముట్టి ముది రింది. మదం మాట్లాడతావుండాది నన్నే ఎదిరిస్తావ్రటా? పెడకాయమీద తలకాయ